క్లుప్తంగా

9న సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గవర కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్

మునగపాక : స్థానిక ఇందిరమ్మ కాలనీలో ఈ నెల 9న సత్తెమ్మతల్లి ఆలయం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం రాత్రి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సూరిశెట్టి కన్నారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు, ఇందిరమ్మ కాలనీ అధ్యక్షుడు ఆడారి వెంకటప్పారావు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష సామగ్రి అందజేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని దోసూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానికుడైన గ్రూప్ వన్ అధికారి, వాటర్ ఆడిట్ విభాగం(భూగర్భ జలాల జియాలజిస్టు) లాలం రామకృష్ణ, పుష్పలత దంపతులు పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్ అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 11 రకాల పరీక్ష సామగ్రి అందజేశారు. హెచ్ఎం మాలతి, సీఆర్పీ రవి పాల్గొన్నారు.

ఉగాదికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో కొండలరావు

రాంబిల్లి : ఇళ్ల నిర్మాణాలను ఉగాదికి పూర్తి చేయాలని ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు లబ్ధిదారులకు సూచించారు. శనివారం ఆయన మురకాడ, దిమిలి గ్రామాల్లో జగనన్న కాలనీలను సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.రాజుబాబు, మహిళా పోలీస్ వెంకటలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ శ్రీను పాల్గొన్నారు.

మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం

పాయకరావుపేట : మండల ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాల యూటీఎఫ్ అధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి తెలిపారు. శనివారం పట్టణంలో గల ప్రాథమిక పాఠశాలలో జరిగిన యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికకు ఎన్నికల పరిశీలకులుగా హాజరయ్యారు. యూటీఎఫ్ మండల అధ్యక్షులుగా కోడి నానాజీ, అధ్యక్షులుగా బి.వి.రమణ, సహ అధ్యక్షురాలుగా ఎం.రామలక్ష్మి, కట్టా శ్రీనివాసరావు నియామకం జరిగినట్లు తెలిపారు. వీరితో పాటు మరో 26 మందికి కార్యవర్గంలో పలు పదవులు నియమించినట్లు తెలిపారు. అనంతరం కార్యవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈఎస్ఐసీ సదుపాయాలు వినియోగించుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీబీవో మేనేజర్ రాజీవ్

పాయకరావుపేట : ఉద్యోగుల కార్మికుల సాకర్యార్థం ఈఎస్ఐసి సేవలు మరింత మెరుగుపరిచినట్టు డీసీబీవో బ్రాంచి మేనేజర్ ఎస్.రాజీవ్ తెలిపారు. 71వ ఈఎస్ఐసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తుని, పాయకరావుపేట ఉద్యోగులు, కార్మికులకు శ్రీ ప్రకాష్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈఎస్ఐసీ స్కీమ్ వివరాలు, వైద్య సాకర్యాలు ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరించారు. యాజమాన్యాలు ఆన్‌లైన్‌లో ఈఎస్ఐలో వివరాల నమోదు, ఈఎస్ఐ స్కీమ్‌కి అర్హులెవరు అనే అంశాలను వివరించారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601
సాక్షి

బహుముఖ ప్రతిభకు వేదికగా నో బ్యాగ్ డే



క్యారమ్స్ ఆడుతున్న విద్యార్థులు



ప్రదర్శనలో ప్రతిభ కనబరచిన విద్యార్థులు



పాఠశాలలో విద్యార్థులకు యోగా శిక్షణ

ఎస్.రాయవరం: కార్పొరేట్ పాఠశాలలను మించి ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధించడమే కాకుండా క్రీడా స్ఫూర్తి, సామాజిక నడవడిక నేర్పడంతో పాటు, విద్యార్థి ఇష్టపడి చదివే విధంగా ప్రభుత్వ పాఠశాలలో బోధన జరుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాలగా పేరొందిన ఒమ్మవరం ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించి, పలు క్రీడలు ఆడించారు. వ్యక్తిగత నైపుణ్య ప్రదర్శన విద్యార్థులతో చేయించారు. ఇప్పటికే పాఠశాలను నాడు నేడు పథకంలో సుందరంగా తయారు చేసి వసతులు కల్పించారు. నెలలో ప్రతి మొదటి, మూడో శనివారం నోబ్యాగ్ డే నిర్వహించి విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ అందిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు డ్రాయింగ్, బొమ్మల తయారీ వంటి అంశాల్లో ప్రతిభ చూపి అబ్బురపరుస్తున్నారు. ఇలా ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

సుధాకర్‌ను గెలిపించండి..



కోటవురట్లలో సీతంరాజుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న సూర్యనారాయణరాజు



బ్యాలెట్ నమూనా విడుదల చేస్తున్న ఎన్నికల పరిశీలకుడు వెంకటరామయ్య

కోటవురట్ల : వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు కోరారు. మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు కార్యాలయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని, దీంతో విశాఖ కీర్తి మరింత పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరికొద్ది రోజుల్లోనే విశాఖ రాజధానిగా పరిపాలన సాగించనున్నారన్నారు. ఇటువంటి తరుణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిపించుకుని విశాఖను మరింత అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రులతో సమావేశం

నక్కపల్లి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతల పూడి వెంకటరామయ్య కోరారు. శనివారం నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కల్యాణమండపంలో పార్టీనాయకులు, పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. సీరియల్ నెంబరు 3లో మొదటి ప్రాధాన్యత ఓటు సుధాకర్‌కు వేసేలా పట్టభద్రులకు సూచించాలన్నారు. ఓటర్లను బూత్‌ల వద్దకు తీసుకువచ్చి ఓటు వేయించే బాధ్యత నాయకులు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ నమూనాను విడుదల చేసారు. మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారయణరాజు, దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్, కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, మాజీ డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు అయినంపూడి మణిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పార్టీ జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు పాల్గొన్నారు.

స్టూడెంట్ విభాగం జిల్లా అధ్యక్షుడికి సన్మానం



హరిబాబును సన్మానిస్తున్న నాయకులు

నక్కపల్లి : వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షుడిగా నియమితులైన కొప్పిశెట్టి హరిబాబును శనివారం నక్కపల్లిలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ తదితరులు హరిబాబును కార్యకర్తలు, నాయకుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ హరిబాబును జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షుడిగా నియమించారన్నారు. అనంతరం హరిబాబును, పార్టీ నాయకులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అభినందించారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మణిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పాపారావు, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వరరావు, సర్పంచ్‌లు సురేష్ వర్మ, భార్గవ్, రాజబాబు, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ పెంకుల రాజు, ఎంపీటీసీలు తిరుపతిరావు, గోవిందు, తోట సత్తిబాబు, కె.బుజ్జి, తంగెళ్ల కృష్ణ పాల్గొన్నారు.

లబ్ధిదారులంతా సత్వరం ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి



కోనవానిపాలెం జగనన్న కాలనీని సందర్శించిన అధికారులు

ఎస్.రాయవరం : జగనన్న కాలనీల్లో ఇంటి స్థలం పొందిన ప్రతి ఒక్కరు ఇళ్లు నిర్మాణాలు చేపట్టి స్వంతింటికల సాకారం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి సూచించారు. తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామానికి చెందిన జగనన్న కాలనీలో హౌసింగ్ డే నిర్వహించారు. మండల స్థాయి అధికారులు అందరూ కాలనీ సందర్శించి ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఇప్పటికే ఇళ్లు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులను అభినందించారు. వారికి ఒకటి రెండు రోజులు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసి గృహప్రవేశాలకు ఆటంకం లేకండా చూస్తామన్నారు. ఈ కాలనీలో 90 శాతం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడంతో స్థానిక సచివాలయ, గృహ నిర్మాణశాఖ అధికారులను అభినందించారు. ఈ తహసీల్దార్ శ్యామ్, ఎంపీడీవో రామచంద్రమూర్తి, మండల ఇంజినీర్ దుర్గా శంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ కిరణ్, గృహ నిర్మాణశాఖ ఏఈ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వియ్యపు సింహాద్రి, దుర్గబాబు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే ధ్యేయం



పాములవాక సచివాలయంలో సమీక్ష చేస్తున్న ప్రత్యేకాధికారి ఉదయశ్రీ

కోటవురట్ల: ప్రతి కుటుంబానికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జగనన్న కాలనీలను నిర్మిస్తోందని మండల ప్రత్యేకాధికారి ఉదయశ్రీ అన్నారు. పాములవాకలో శనివారం హౌసింగ్ డే నిర్వహించి 1, 2 లే అవుట్లను మండల హౌసింగ్ టీమ్ సందర్శించింది. ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్ష చేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశమై ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు అన్ని వనరులను సమకూరుస్తోందన్నారు. లే అవుట్లలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని, అంతే కాకుండా రహదారులు నిర్మించి ఆహ్లాద వాతావరణాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రతి లబ్ధిదారు ఇంటి నిర్మాణాన్ని సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, మాజీ సర్పంచ్ కిల్లాడ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యానవనానికి నూతన సోయగాలు



మహాత్మాగాంధీ ఉద్యానవనం

అనకాపల్లిటౌన్: లయన్స్ క్లబ్ పక్కన గల మహాత్మాగాంధీ ఉద్యానవనం కొత్త సోయగాలతో అలరారుతోంది. రూ.కోటి నిధులు వెచ్చించి జీవీఎంసీ ఈ పార్కును అందంగా తీర్చిదిద్దింది. మహాత్మాగాంధీ విగ్రహం, పలు రకాల పూలమొక్కలతో ఈ పార్కు ఇప్పుడు నందనవనంగా మారిపోయింది. గత ప్రభుత్వాల హయాంలో మోడివారిన చెట్లు, తుప్పు పట్టిన గేట్లతో పాటుబడి దీనస్థితిలో కనిపించేది. దీంతో ఈ పార్కులో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుండేవి. అలాగే ఇక్కడ ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, జూదం వంటివి నిత్యకృత్యంగా ఉండేవి. ఈ దశలో స్థానిక నాయకులు పార్కును అభివృద్ధి చేయాలని మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు విన్నవించారు. ఆయన స్పందించి ఆదేశాలు జారీ చేయడంతో జీవీఎంసీ పార్కును అందంగా తీర్చిదిద్దింది. ప్రస్తుతం చిన్నారులతో పాటు వృద్ధులు ఈ పార్కులో సందడి చేస్తూ కనిపించే దృశ్యాలు ఆహ్లాదం కలిగిస్తున్నాయి.

అపరాలతో అధిక లాభాలు



మాట్లాడుతున్న జగన్నాథరావు

అనకాపల్లిటౌన్: జిల్లాలో ప్రధాన రబీ పంటలైన నువ్వులు, అపరాలు, వేరుసెనగ, జనుము, మొక్కజొన్న, వరి, చెరకు వంటి వాటిలో రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం(ఆర్ఏఆర్ఎస్) ఏడీఆర్ పీవీకె జగన్నాథరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్‌లో శనివారం జరిగిన టీఎన్వీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రబీలో పెరుగుతున్న అపరాలు, నువ్వులు, మొక్కజొన్న, కూరగాయలు వంటి పంటల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు మాట్లాడుతూ ఈ ఏడాది చిరుధాన్యాల సాగును ప్రోత్సహించనున్నామన్నారు. వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించి, ఖర్చు తగ్గించుకోవడానికి గ్రామస్థాయిలో కస్టమ్ హీరింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఉద్యాన అధికారి ప్రభాకరరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన ఉద్యాన పంటలైన మామిడి, జీడి, కూరగాయల సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు, ఉద్యాన అధికారులు తమ ప్రాంతంలో వ్యవసాయ సమస్యలను వివరించారు.

గౌరీ శంకరుల సన్నిధిలో ఎమ్మెల్యే



గౌరీ శంకరులను దర్శించుకున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట : సత్యవరం గ్రామంలో వున్న గౌరీశంకరుల ఆలయాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శనివారం సందర్శించారు. గ్రామంలో శనివారం, ఆదివారం ఉత్సవ కార్యక్రమాలు (తిరునాళ్ళు) నిర్వహిస్తారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గౌరీశంకరులను దర్శించుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, సత్యవరం గ్రామ సర్పంచ్ సకిలేటి రాము, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

నక్కపల్లి : మండలంలో ఉపమాక1 అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ తనిఖీ చేశారు. రికార్డులు హాజరుపట్టీలు పరిశీలించారు. చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు ఇచ్చే పోషకాహారం వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు క్రమం తప్పకుండా కేంద్రాలకు తీసుకురావాలన్నారు. పనివేళల్లో కేంద్రాలను విడిచి వెళ్లరాదన్నారు. సమయపాలన పాటించాలన్నారు. ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వారు జగనన్న లేఅవుట్‌ను సందర్శించారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఇళ్లనిర్మాణాలు ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించాలన్నారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

రాంబిల్లి : మామిడివాడ, అప్పన్నపాలెం గ్రామాల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. విశాఖకు చెందిన ప్రముఖ ఎముకలు వైద్యుడు డాక్టర్ సోమేష్ ఈ వైద్య శిబిరంలో సేవలు అందించనున్నారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీటీ సామాజిక కార్యకర్త శిగిరెడ్డి నాగేశ్వరరావు కోరారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు మామిడివాడ, 12 గంటల నుంచి అప్పన్నపాలెంలో ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు.

సంపద తయారీ కేంద్రం తనిఖీ

మునగపాక : సంపదతయారీ కేంద్రాల ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని ఎంపీడీవో పి.రవికుమార్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని చెర్లోపాలెం సంపదతయారీ కేంద్రాన్ని సందర్శించారు. గ్రామాల్లో ప్రజలకు తడి,పొడి చెత్తపై అవగాహన కల్పించాలన్నారు. కేంద్రాల ద్వారా ఎరువుల వ్యాపారం జరిగేలా చూడాలన్నారు. ఈవోఆర్డీ ఈశ్వరరావు ,పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు ఆయన వెంట పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు చర్యలు

మునగపాక : జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి మంజులవాణి కోరారు. హౌసింగ్ డేలో భాగంగా శనివారం మండలంలోని నాగులాపల్లి జగనన్న కాలనీని అధికారులు సందర్శించారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయా లు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల పట్టా అందజేస్తామన్నారు. ఎంపీడీవో రవికుమార్, ఈవోఆర్డీ ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమరసతా సేవా ఫౌండేషన్ సభ్యత్వ నమోదు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని జగ్గన్నపేటలో సమరసతా సేవా ఫౌండేషన్ శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచారకుడు కొల్లి అప్పారావు సమరసతా సేవా ఫౌండేషన్ చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు వివరించారు.

యలంచిలిలో జోరుగా పట్టభద్రుల ఎన్నికల ప్రచారం



పెదపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి



దిమిలిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



నాగులాపల్లిలో సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ దేవి, పార్టీ శ్రేణులు

యలమంచిలి : ఉన్నత విద్యావంతుడు సీతంరాజు సుధాకర్‌ను పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. శనివారం యలమంచిలి మున్సిపాలిటి పరిధిలో పెదపల్లి, కొక్కిరాపల్లి, సోమలింగపాలెం, తెరువుపల్లి గ్రామాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పాఠశాలల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు పార్టీ శ్రేణులంతా సహకరించి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై శాసన మండలిలో గళం వినిపించే ఉన్నత విద్యావంతుడు సౌమ్యుడైన సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పట్టభద్రులను ఎంపీపీ బోదెపు గోవింద్ కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, మాజీ జెడ్పీటీసీ బొద్దపు యర్రయ్యదొర, కౌన్సిలర్లు దాసరి చిన్నమలు, దుంగా అచ్యుతరావు, కర్రి లక్ష్మి, పట్టణ సచివాలయ కన్వీనర్ కర్రి శివ, దాసరి కుమార్, మాజీ సర్పంచ్ రమణ పాల్గొన్నారు.

దిమిలిలో ప్రచారం

రాంబిల్లి: ఎమ్మెల్సీగా సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, ధూళి నాగరాజు కోరారు. దిమిలిలో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ కొట్టాపు లక్ష్మీ వడ్డికాసులు, రాంబిల్లి మండల వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ , సర్పంచ్ బంగారు చిలుకు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కామేశ్వరరావు, శ్రీహరి, గేదెల శ్రీను గ్రామ సచివాలయ కన్వీనర్ నగిరెడ్డి విజయ తులసి ఓటర్లను కలిసి సుధాకర్‌ను గెలిపించాలని కోరారు.

నాగులాపల్లిలో ప్రచారం

మునగపాక : వైఎస్సార్‌సీపీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు చిందాడ దేవి కోరారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ విజయం కోరుతూ నాగులాపల్లిలో పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, వైఎస్సార్‌సీపీ నేతలు బొడ్డేడ బుజ్జి, సంతోష్ పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం మెయిన్ బ్రాంచి, 50-81-25, జె.కె.సెంటర్, మొదటి అంతస్తు, సీతమ్మపేట, విశాఖపట్నం-530016. ఫోన్: 0891-2563595

ఇ-వేలం అమ్మకం కొరకు ప్రకటన

చరాస్తి యొక్క అమ్మకం మరియు అమ్మకం ప్రకటన (ప్లాంట్ & మిషనరీ)

[illegible] "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై తేది.24.03.2023 న ఆన్లైన్ వెబ్ పోర్టల్ https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp నందు విక్రయించబడునని [illegible] www.centralbankofindia.co.in [illegible]

ఋణగ్రహీత : మెస్సర్స్ [illegible] ఇంటర్ నేషనల్ ప్రై. లి., ప్లాట్ నెం.ఓ-1, [illegible], విశాఖపట్నం-530012. హామీదారులు : 1) [illegible] 2) [illegible] 3) [illegible]

మొత్తం బకాయి రూ.11,80,44,325.89 [illegible] తేది.05.09.2018 నాటి వరకు + [illegible]

[illegible] తేది.20.07.2017 న [illegible] రూ.52,01,932/- [illegible]

చరాస్తుల యొక్క వివరములు ఈ దిగువ చెప్పబడినవి (ప్లాంటు & మిషనరీ)

వ్యాపారము యొక్క స్వభావము : వాటర్ ప్రూఫ్ పొరలు తయారీ

క్ర.స	వివరములు
1.	[illegible]
2.	[illegible]
3.	[illegible]
4.	[illegible]
5.	[illegible]
6.	[illegible]
7.	[illegible]
ఏ.	[illegible] 800 [illegible] 980 ఆర్.పి.ఎమ్. [illegible] 15 [illegible]
బి.	[illegible] 250 [illegible] 50 [illegible]
8.	1) [illegible] 2) [illegible] 3) [illegible] 4) [illegible] 5) [illegible] 6) [illegible] 7) [illegible] 8) [illegible] 9) [illegible] 10) [illegible] 11) [illegible] 12) [illegible] 13) [illegible] 14) [illegible] 15) [illegible]
9.	[illegible]
10.	[illegible]
11.	ట్రాన్స్‌ఫార్మర్-200 కెవిఏ
12.	[illegible]

ధరావత్తు : రూ.5,20,193/- [illegible]
బిడ్ పెంపుదల మొత్తము : రూ.1,00,000/- [illegible]

[illegible] తేది.06.03.2023 నుండి 22.03.2023 వరకు 12 గంటల నుండి 3 గంటల లోపు.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది : 23.03.2023 సాయంత్రము 4.00 గంటల లోపు.

తదుపరి వివరముల కొరకు సంప్రదించుటకు : బ్రాంచి మేనేజర్, శ్రీ ఎమ్. వినోద్, ఫోన్ నెం.63049 06603

1) [illegible] RTGS/NEFT [illegible] 3791817145 [illegible] IFSC code: CBIN0280824 [illegible]
2) [illegible] https://www.mstcecommerce.com/auctionhomeibapi [illegible] www.centralbankofindia.co.in [illegible] https:www.ibapi.in [illegible]
3) [illegible] https://www.mstcecommerce.com/auctionhome/ibapi [illegible] KYC [illegible] KYC [illegible] NEFT [illegible] https://www.mstcecommerce.com/auctionhome/ibapi [illegible]
4) [illegible] 15 [illegible]
* గమనిక : [illegible] 15 [illegible]

తేది : 04.03.2023, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా